కిసాన్ ర్యాలీముగిసే 48 గంటలు దాటినా ప్రధాని శ్రీమతి గాంధి దర్శనంకోసం పెద్ద సంఖ్యలో కిసాన్‌లు కనిపిస్తున్నారు.

తెల్లని బలంగాను, సంపన్నంగాను తీర్చిదిద్దేందుకు వారి శక్తియుక్తులన్నింటినీ వినియోగించవలసిందిగా కిసాన్‌ల సుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని వారిని కోరారు. దేశం ఎదుర్కొంటున్న చిక్కులను అధిగమించడంలో వారి సహకారాన్ని ఆమె అర్థించారు. ఆదర ప్రణాళిక విజయవంతంగా అమలు కావడానికి వారి సహకారం అత్యంత అవసరమన్నారు.

గని కార్మికులపై బాష్పవాయు ప్రయోగం

రాయ్‌పూర్, ఫిబ్రవరి 18:

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి పూరేగింపు జరిపిన గని కార్మికులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రేల్చారు.

ఈ సందర్భంగా 10 మందిని అరెస్టు చేశారు.

ఎస్. ఎస్. సి. పరీక్షలపై నిఘాకు నిరసన

ఖట్మాండు, ఫిబ్రవరి 18:

నేపాల్‌లో భోజపుర్ జిల్లాలోని ఒక గ్రామంలో ఎస్. ఎస్. సి. పరీక్షలపై గట్టినిఘా చేసినందుకు నిరసనగా ప్రదర్శన జరిపిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చిందనీ, ఈ కాల్పులలో ఇద్దరు చనిపోయారనీ, నేపాల్ జాతీయ వార్తా సంస్థ తెలుపు జేసింది.

ప్రదర్శకులు పోలీసులతో ఘర్షణకు దిగగా ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. పల్లా విద్యాశాఖాధికారిని, పరీక్షలను తనిఖీ సిబ్బంది పెక్కుమందిని ప్రదర్శకులు కొట్టారటకూడా.

విద్యార్థులు ప్రాస్తున్న జవాబు పత్రాలను ధ్వంసంచేసి, పరీక్షను రద్దు చేయించడం ప్రదర్శకుల ప్రధాన ఉద్దేశంగా భావించారు.

ముర్రార్జీ రక్షణకు పోలీసులు పడ్డ పాట్లు

వారణాసి, ఫిబ్రవరి 18 :

జనతాపార్టీ అధ్యక్షుని పూరేగింపులో పాల్గొనేందుకు వచ్చిన మురార్జీదేశాయ్‌ని, ఆయనను చుట్టుముట్టిన గుంపుల నుంచి రక్షించడానికి పార్టీ కార్యకర్తలకు, పోలీసులకు కృత్యాధ్యక్షుడు అయిపోయింది.

కాలులో వచ్చి ఒక సెమింగ్ సెంటరులో దిగి అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ఎమ్మెల్యే వాహనం కోసం వేచి ఉండగా గుంపులు ఆయనను చుట్టుముట్టాయి. ఆ గుంపులో నుంచి మార్గం ఏర్పరచి ఆయనను అధ్యక్షుని కారు ఎక్కించడానికి చేతులతో ఎత్తుకు రేసుకురావల్సి వచ్చింది.

భారత్‌తో సహకారంపై ఓపెక్ బృందం పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:

దేశంలోని విద్యుదుత్పత్తి పరిస్థితిని పరిశీలించి రావడానికి దేశంలో ఈ నెలలో పర్యటించడానికి గల అవకాశాలను పరిశీలించేందుకు ఓపెక్ దేశాల ఉన్నతాధికారుల బృందం ఒపెక్ ప్రధాన కార్యాలయం వద్ద సమావేశమవుతున్నది.

విద్యుదుత్పత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, తయారీని కొనుగోలు చేసుకోవడానికి కొరుతూ తెలియచేసుకోవడంపట్ల ఆసక్తిలో ఉన్నామని ఓపెక్ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. అర్రిగ్ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

భారతదేశ గీయా దిగుమతి చేసుకునే 35 లక్షల టన్నుల మీద సుంకంలో 10 లక్షల టన్నులను ఓపెక్ దేశాలే దిగుమతి అవుతాయి.

17 సభ్యదేశాలు తాము వెలువడిన్న పెట్రోలియం ఇక్కడ జరుగుతున్న పెట్రోలియం సదస్సులో పాల్గొని చాలినన్ని ఇస్తామని హామీ ఇచ్చారు.

ఓపెక్ ప్రధాన కార్యాలయం కువైట్‌లో ఉంది. ఈ సంస్థ ఉపాధ్యక్షులు ఇదే ప్రతినిధి బృందంలో మన దేశ సందర్శనకు వచ్చారు.

ఈ బృందంలో మన దేశంలో పర్యటించారు. పెట్రోలియం, విద్యుత్, దేశీయ వ్యవహారాలకు సంబంధించిన పలువురు అధికారులు. నూనె, సహజ వాయువు సంస్థ, ఇండియన్ ఇండియా లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఇండియా) ఇండియన్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్ ప్రతినిధులను కలుసుకుని మాట్లాడతారు. పెట్రోలియం శాఖ కార్యదర్శి శ్రీ చదరాజ కుమార్ ఈ బృందానికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు. ఆయనను కూడా ఈ బృందం కలిసి చర్చలు సాగిస్తుంది.

వీరు బాంబే హైని, బరోడాలోని పెట్రో కెమికల్ కాంప్లెక్సును రేపటి పెట్రోలు సందర్శిస్తారు.

హిందూస్థాన్ లివర్స్ ఎగుమతులు రు. 42 కోట్లు

గోవాలు, ఫిబ్రవరి 18:

హిందూస్థాన్ లివర్స్ కంపెనీ 1980లో రు. 42 కోట్ల విలువగల సరుకులను ఎగుమతిచేసి రికార్డు సాధించింది. ఆర్థికసంవత్సరంలోనే ఇది 30 శాతం అధికం.

ఈ యేడాది తమ ఎగుమతులు రు. 60 కోట్లు దాటుతుందని కంపెనీకాలం ఆశిస్తున్నారు. దేశం నుంచి ఎగుమతులేసే ప్రముఖ సంస్థలలో కంపెనీలో అగ్రస్థానం పొందాలని ఆశిస్తోంది.

స్కాలర్‌షిప్పులకు నిధుల ఏడుదలపై బి.సి. విద్యార్థుల ప్రకటన ఖండన

హైదరాబాదు, ఫిబ్రవరి 18:

వెనుకబడ్డ తరగతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులకు నిధులను ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని ఈ తరగతులకు చెందిన విద్యార్థులు చేసిన పత్రికా ప్రకటనను వెనుకబడ్డ తరగతుల సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ వి. పురుషోత్తం నాయుడు ఖండించారు.

ఈ విద్యార్థులు రెండవ టరం పాటశాల, కళాశాల ఫీజులకు జనవరిలో రు. 82 లక్షలను రుసుము విడుదల చేసిందనిఆయన అన్నారు. మొదటిటరం ఫీజుల క్రింద 1980 ఏప్రిల్‌లోనే రు. 54లక్షలువిడుదల చేయబడ్డాయన్నారు.

కళాశాల హాస్టళ్ళలో విద్యార్థులు నివసించే హాస్టళ్లలో ఉంటున్న వెనుకబడ్డ తరగతుల విద్యార్థులకోసం నిధులను సంబంధిత అధికారులకు విడుదల చేయనిరూపాదన చెప్పారు.

విబంధ దేశాలకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 18:

సమితినుంచి ఇజ్రేల్‌ను బహిష్కరించాలని విబంధ దేశాల సమావేశం చేసిన ప్రయత్నం ఆసంబద్ధమయినదనీ, ఇందువల్ల సమితి భవిష్యత్తుపైన, సమితిలో అమెరికా కొనసాగడంపైన తీవ్ర పరిణామాలు ఉండగలవనీ అమెరికా విదేశాంగశాఖ హెచ్చరించింది.

ఢిల్లీలో గత వారం జరిగిన విబంధ దేశాల సమావేశం విడుదల చేసిన సమష్టి ప్రకటన పూర్తి పాఠాన్ని తాము ఇంకా పరిశీలించలేదనీ, అయి రెండు విషయాలను మాత్రం తాము పరిశీలించామనీ విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. అఫ్గనిస్థాన్, కంపూచియాల పరంగా విదేశ సైన్యాలన్నీ వైదొలగాలన్న అంశం సమావేశం చేసిన విజ్ఞప్తి ఆంతర్యాలను మన్నించడం, నిర్మాణాత్మక వైఖరిని తెలుపుతోందనీ, కాని పశ్చిమాసియా సమస్య విషయంలో మితవాదులకన్నా తీవ్రవాదులది పైచేయి అయిందనీ ఆయన పేర్కొన్నారు.

సమితినుంచి ఇజ్రేల్‌ను బహిష్కరించాలనడం సహా ఆనేక ఆసంబద్ధమయిన నిర్ణయాలను ధీర్ల సమావేశం రూపొందించిందన్నారు. సమితిలో ఇజ్రేల్ ప్రాతినిధ్యాన్ను సస్పెన్ చేయడం న్యాయ విరుద్ధమనీ, సమితి సభ్యత్వాలను ఉల్లంఘించడమేనని కూడా ఆయన అన్నారు. ఇలాంటి సవాల్‌ను అమెరికా ప్రతిఘటించగలదనీ, ఇటువంటి ప్రయత్నాలవల్ల సమితిలో అమెరికా కొనసాగడంపైన సమితి భవిష్యత్తుపైన తీవ్ర పరిణామాలు దారి త

గంటల పంచాంగం

శకం 1902 సం॥ క్రోధి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం తిథి 19 గురువారం శ్రీ రుద్రదేవుని సంవత్సర ఫలం, మకర సౌరమాసం, మాఘ శుద్ధ పాడ్యమి తె. 5—15, మఘ సా. 5-10, వర్జ్యం రా. 1—41 ల 3-23 కు.

1981 సం. ఫిబ్రవరి 20 శుక్రవారం మాఘ విదియ తె. 6-30, పూ॥ ఫ॥ సా॥ 6-44, వర్జ్యం రా. 2—32 ల 4-16 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒక్కులేకపోవి యెంతరించిన
పత్రికా ధర్మాన్నియము తన సమాంతరమును దా
నెమలెను నని పేయుటకిని
పత్రికాధర్మము పరమ ధర్మమనుకొన్నవి. (మహాభారతము)

శ్రీ రుద్రదేవుని సం. మాఘ మాసం పాడ్యమి
గురువారం

అసాధారణ సంఘటన

[illegible] సభలో మంగళవారం [illegible] జరిగిన అసాధారణ సంఘటనలు పార్లమెంటుకు, దేశానికి [illegible] కలిగించేవిగా ఉంది. [illegible] రాలకు [illegible] పార్టీ [illegible] ప్రతినిధులు హరి [illegible] అక్కడ్యాలను [illegible] సభాపతి వేదికపద్ద [illegible] ఆయనను ఆయన [illegible] తగ్గేదే [illegible] తగ్గడం, ఆయన [illegible] నోరు [illegible] ఉంది. హరి [illegible] వివ [illegible] రావి అధికార [illegible] ప్రతిపక్షసభ్యులు [illegible] తర్వాత కొందరు [illegible] సభ్యులు, అధికార పక్ష [illegible] ముందుకువచ్చి ఒకరి [illegible] విమర్శించుకుంటూ [illegible] పెట్టడం ఘోష్టి యుద్ధానికి [illegible] తావిస్తుంది. దీనివల్ల కొందరికి [illegible] తగిలాయి. తాము ఎంత [illegible] పరిస్థితి వల్లారక పోవ [illegible] సభాపతి సమావేశాన్ని [illegible] వాయిదా వేశారు.

[illegible] పార్లమెంటులో ఇటు [illegible] సంఘటన ఇంతవరకూ జరగలేదు. గతంలో సభ్యులు బెదిరిస్తూ సభాపతివైపు, అధికార పక్షంవైపు వెళ్ళడం, ధాంబర్ లోనే ఉండి ధార్న చేయడం, అల్లరి చేస్తున్న సభ్యులను బలవంతంగా బయటికి తీసుకువెళ్ళడా నికి మార్షల్ చేసే ప్రయత్నాలను నిరోధించడం జరిగాయి. మిగిలి పోయిన ముష్టి యుద్ధం ఇప్పుడు జరిగింది. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తీసుకో వలసిన చర్యలను గురించి పరిశీలించడానికి సభాపతి శ్రీ బలరామ్ జక్కర్ సభా కార్యక్రమాల సలహా సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇక ముందు యిలాంటి పరిస్థితి ఏర్పడరాదని ప్రతివారూ చెబుతూనే, మంగళ వారం సంఘటనకు ఎవరికి వారు తమది బాధ్యత కాదన్నారు.

సభా నిబంధనలను అనుసరించాలని ఎదుటివారిని కోరడానికి ముందు తమ పార్టీ సభ్యుల ప్రవర్తనను సరిదిద్దుకోవాలని ప్రధాన మంత్రి భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇది సంతోషించదగిన విషయం. బాధ్యత ఎవరిదన్న విషయమై పరస్పరం విమర్శించుకొనడంవల్ల, ఆరోపణలు చేసికొనడంవల్ల ఫలితంఏమీ ఉండదు. ఇందువల్ల పార్లమెంటుకు, దేశానికి వచ్చిన అప్రతిష్ఠ పోదు. ఎవరికి వారు హుందాగా వ్యవహరించాలి దేశంలో పార్లమెంటు సభ్యులకు, ప్రత్యేక ప్రతిపత్తి ఉంది; వారికి ఎన్నో ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. దేశాన్ని చక్కగా పాలించి, సుభిక్షం చేస్తారన్న ఆకాంక్షతో వారిని ఎన్నుకుని పార్లమెంటుకు పంపుతున్నారు. వారు కూడా సభలో ఇటువంటి సంఘటనలకు దిగితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందనడంలో సందేహం లేదు. మన దేశం స్వాతంత్ర్యం పొంది రేపటికి నలభై సంవత్సరాలు మాత్రం అయింది. మనం కాబాలని ఎన్నుకున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పునాదులు ఇంకా పటిష్ఠమే కాలేదు. ఈ సందర్భంగా గుజరాత్ శాసన సభలో మంగళవారంనాడు జరిగిన సంఘటనను కూడా గుర్తు తెచ్చుకోవలసి ఉంది. శాసన సభలో ఆర్థికమంత్రి బడ్జెట్ ను ప్రతిపాదిస్తూండగా, ప్రతిపక్షాలవారు భజన చేయడం ప్రారంభించారు. సభాపతి అదే శాలువారుపాటించక పోవడంతో వారం రోజులపాటు ప్రతిపక్ష సభ్యుల నందరినీ సస్పెండుచేశారు, లోక్ సభ సంఘటనతో పోలిస్తే, గుజరాత్ లో పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ, ఇటువంటి అసాధారణ చర్యలను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరం. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ ప్రతిపత్తిని నిలుపుకుంటూ, సక్రమంగా, హుందాగా బాధ్యతలను నిర్వర్తించకపోతే, వారి భవిష్యత్తు ఎలాఉన్నా దేశ భవిష్యత్తుదెబ్బ తింటుంది. ఈ విషయాన్ని వివిధ రాజకీయ పక్షాలు ఇక ముందయినా దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలి.

ప్రభుత్వ కాలనీవాసుల గృహ సమస్య

2

కర్నూలునుండి తరలించిన ఆంధ్ర ఉద్యోగస్థుల కోసం నిర్మించినవి ఈఇళ్ళు. వారందరికీ పనితి చూపించకపోగా ఇప్పుడు ఇళ్లను కేటాయిస్తున్న విధం మాండి. 2 : 1 అనే నిష్పత్తిలో 2 వంతులు ఆంధ్ర ప్రాంతం [రాయలసీమ, కోస్తా] ఒక వంతు తెలంగాణా ప్రాంతవారికి ఉద్యోగాలు అని ఉండగా ఒక వంతు మాత్రమే ఆంధ్ర ప్రాంతంవారికి, 2 వంతులు తెలంగాణా ప్రాంతంవారికి ఈ ఇళ్లను కేటాయించడం ఏ ఒప్పందంలోని భాగం? ఈ నిష్పత్తి ప్రకారం ఇప్పటికే 51 శాతం ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు, 99శాతం తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు ఉన్నారని అంచనా.

తెలంగాణా ప్రాంతీయులు ఎక్కువగా ఉన్న యాకుత్‌పురా, దోమలగూడ గృహాలను సనత్‌నగర్ కాలనీ గృహాలను అమ్మిన విధంగా ఇచ్చి తీరాలని తెలంగాణా ఎన్.జి.ఓ. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పెట్టిన 1—7—1970రిజర్వేషన్ పీడ ఆ కాలనీ గృహాలను వివాసులకు వాయిదాల పద్ధతి పీద అమ్మినారు. ఆనర్ పేట, విజయనగర్, ప్రకాశ్‌నగర్, మదర్‌నగర్ కాలనీ గృహాలను అమ్మిన విధంగా అమ్మాలని కోరుతున్నవారి అభ్యర్థన వస్తు ఎందుకు భాతరు చేయటంలేదు? ఆంధ్రా కాలనీ అని పిలవబడుటం వల్లనా? ఇదేనా ప్రాంతీయ సమానత? ఇదేనా రాష్ట్ర సమైక్యత? తమ యుంత్రాంగములో ఒక భాగమైన వీరికి రావలసిన అన్యాయం జరుగుతుంటే ఒక సాధారణ మానవుని గతి ఏమిటి? ఇదంతా చూస్తుంటే ఆంధ్రులకు ఆంధ్ర రాజధానిగా విలువ నీడ లేకుండా చేసి హీన స్థితిలో ఉంచాలని ఉన్నట్లున్నదనిపిస్తున్నది. రెండు వంతులు తెలంగాణా వారికి ఒక వంతు ఆంధ్రా ప్రాంతం (రాయలసీమ, కోస్తా)వారికి ఈ ఇళ్లను కేటాయిస్తుంటే సహించారు. అరు సూత్రాల పథకం ప్రకారం ఒక ప్రాంతీయుల కోసం ఇంకొక ప్రాంతీయులం హక్కులను కోల్పోవడం అనేది ఈ దేశంలో ఈఆంధ్రప్రదేశ్‌లోనే జరిగింది అనునా వారు పూనుకున్నారు. అవును ఆంధ్ర జాతి త్యాగానికి తిరుగు లేదు. జాతి త్యాగానికి మారు పేరు. ఆ త్యాగం నిస్వార్థమైనది. స్వాతంత్ర్యోద్యమంలోను, విజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణా సోదరులను అరుకోవడంలోను, దేశంలో పొట్టమొదటిగా జరిగిన ప్రత్యేకాంధ్ర రాష్ట్రావతరణ సమరంలోను ఆంధ్రుల త్యాగ నిరతి నిరుపమానమైనది. దైవికైనా ఒక పొద్దుటూరు ఉంటుంది. కాని ఆంధ్రుల త్యాగానికి లేదా? ఎన్నాళ్లు ఈ విధంగా ఉండాలి? నీరుంటున్న ఇళ్లను నీకమ్మి స్థాం అంటూ 10 సం.ల నుండీ వాగ్దానాలు చేస్తున్న మంత్రుల మాటలకు విలువ లేదా?

ప్రభుత్వ గృహాలలో అన్ని వర్గాల వారు, అన్ని జాతుల వారు, అన్ని ప్రాంతాల వారు, అన్ని వృత్తాల వారు ఉన్నారు. ఏ ఒక్కరి పట్ల, ఏ ఒక్కరికీ ద్వేషం లేదు. భాషా సమైక్యతకు, పరస్పర సహకారానికి, విశిష్ట సంస్కృతులకి చిహ్నం భాగ్యనగరం. ఇటువంటి భాగ్య నగరంలో కొన్ని స్వార్థపర శక్తులు కుట్రలు పన్ని ప్రభుత్వోద్యోగుల వ్యాయంగా కోరుతున్న కోరికను పేవో కుంటి సాకులు చెప్పి ప్రభుత్వానికి సుందర కాల్పనికి బంధాలు వేస్తున్నారు. ప్రభుత్వం బీదవారి కోసం ఎన్నో సౌకర్యాలను కల్పుగ చేస్తుంది. ధనవంతులకు అసలు ఇబ్బందంటే సమస్యలే ఉండవు. కాని పుట్టి తరగతి వారికే అన్ని గొడవలు. వారిని పట్టించుకునేవారే లేరు. మధ్య తరగతివారు పెరిగి పోతున్న అద్దె లనుభరించలేక వారిచావలి జీతంలో జీవితాలను నిస్సారంగా గడుపుతున్నారు. ఇటువంటి తరుణంలో మధ్య తరగతి వారు ఇళ్లు ఏం కట్టుకోగలరు? అందు వల్ల ప్రభుత్వం వారు ఈ చిన్న కోరికను తీరుస్తారని ఆశిద్దాం.

[అయిపోయింది]

—బి. వి. హరిప్రసాదరావు

కంభం రైతుసభ హెచ్చరిక

రాయలసీమకు కృష్ణనీరు మళ్లింపుపై ఉద్యమం

మార్కాపురం, ఫిబ్రవరి 18: కృష్ణా జిలాలను, కంభము, మార్కాపురం, గిద్దలూరు, యిర్రగొండ పాలెంలకు నష్టం సమస్యపై కంభం పట్టణములో 1—న రైతు మహాసభ జరిగింది. ఈ సభకు గిద్దలూరు తాలూకా రైతు సంఘ అధ్యక్షుడు శ్రీ వి. నారాయణరెడ్డి అధ్యక్షతవహించారు. ఈ డివిజను కన్వీనరు శ్రీ కే. వి.సుబ్బారెడ్డి సభ్యులకు స్వాగతము చెబుతూ కృష్ణా నదిలో యింకా కావలసినంత నీరున్నదని యింజనీర్లు చెప్పుచున్నప్పటికీ, ప్రభుత్వము రాయలసీమలో కట్టవలసిన ప్రాజెక్టులను జాప్యము చేయుచున్నదనీ— కరువు పనుల క్రింద కూలి పనులు చేయించి రైతులను అక్కడికక్కడే దాటి చేయుట మంచిది కాదనీ, ఈ ప్రాంతమున శాశ్వత నీటి ఆధారము కేవలే కరువు మహమ్మారినుండి బయట పడరనీ పేర్కొన్నారు. ప్రభుత్వదుర్వినియోగపై కృష్ణా జిలాల ఈ ప్రాంతములకు మళ్లింపుట, మార్గమును సర్వేయించి 6 వ ప్రణాళికలో పని ప్రారంభించవలెనని, కోరారు. ఇందులకై రాబోవు అసెంబ్లీకి రైతు ఉద్యమము నడిపించుటకు యిప్పటి నుండే ప్రతి గ్రామములకు పాదయాత్ర ప్రారంభింపవలెను మన్నారని, రైతులం దరు ఈ ఉద్యమములో పాల్గొని కావలసిన త్యాగము చేయుటకు సిద్ధముగా నుండవలె నని ఉద్బోధించారు.

సభకు ముఖ్య అతిథిగా వచ్చిన రాయలసీమ రైతు సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. వంజీవరెడ్డి మాట్లాడుతూ, కంభం పంచాయితీ సమితిలో పశుగ్రాస విధులు దుర్వినియోగంచేశారని విమర్శించారు. ఈ విషయములో స్థానిక రాయలకు శ్రీ వస్పిడి వెంగయ్య సత్యాగ్రహము చేయ మన్నందుకు రాయలసీమ రైతు సంఘము హర్షం ప్రకటించింది.

మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ వస్పిడి వెంగయ్య మాట్లాడుతూ రాయలసీమ లోని ఎం.ఎల్.ఏ. లు ఎం.పి.లు, ఎం.ఎల్.సి. లు కృష్ణా జిలాలను రాయలసీమకు మళ్ళించు విషయములో తగు నిర్ణయం తీసికోవాలనవి, అవసరమైతే తేరారు కూడా ఉద్యమంలో దిగవలెనని విజ్ఞప్తి చేశారు.

జన్నవారపేట సమితి కలిపి సంఘం అధ్యక్షుడు, కంభము తాలూకా రైతాంగము అధ్యక్షులైన శ్రీ పిచ్చిగిరెడ్డి తుమ్మలరెడ్డి శ్రీ ఆట్లూరంగారెడ్డి, శ్రీ బాదం రాములు, శ్రీ వెన్నా వెంకటసుబ్బయ్య, శ్రీ గోను పాపిరెడ్డి శ్రీ బోడా పాపిశాయుడు, శ్రీ అయిపాలకుప్పు స్వామి, ప్రభృతులు మాట్లాడారు.

శ్రీ జి. బాలసుబ్బారావుగారు వందన సమర్పణ చేశారు.

కృష్ణాంధ్రకొంత

యామిలాల పద్మనాభస్వామి

8 వనర్గ

బలవాన్ హి మహామాత్రః
శత్యత్వాత్సమవమానితం
వర్తతే హృదయాత్కస్మాత్ 43
ప్రాప్యద్వేగ ఇవాంభసః

నువ్వు చిన్న తప్పుచేసి పెద్ద శిక్ష పొందినవాడవు అని అనుకుంటున్నావు. అలాగే అయితే నా కోపం మాన్యమైనదికాదు. వర్షాకాలములో నీరు లాగా మహా వేగముతో విజృంభిస్తుంది.

పృష్ట : కథయ విస్రబ్ధో
యావదాత్యోద్యోధనః
సృష్టశ్చిహ మయాబాణో
నిరస్తశ్చ రివుస్తవ 44

నిర్భయంగా చెప్పు. నా విల్లు ఎక్కుపెట్టి దతికి వచ్చిందా బాణం కూర్చునలసి వస్తుంది. నా బాణం అమోఘం. ఒక్కసారికి నీవైరి నేల కూలాడునుగదా!

ఏవముక్తస్తు సుగ్రీవః
కాకుత్స్థేన మహాత్మనా
ప్రహర్షమతులం లేభే
చతుర్భిస్సహ వానరైః 45

విశాల హృదయముతో రామునిచేత మాటలు సుగ్రీవుడు విన్నాడు సమధికమైన సంతోషం పొందాడు. సుగ్రీవుని అనందం చూసి అతని మంత్రులున్నూ పాలులుగా చెప్పబడిన వానరులు నలుగురున్నూ హర్ష హృదయులయారు.

తతః ప్రహృష్టో వదన
సుగ్రీవో లక్ష్మణాగ్రజే
వైరస్య కారణం తత్త్వ
మాఖ్యాతుం ముపచక్రమే 46

రాముణ్ణి చూస్తూన్న కొలది సుగ్రీవుడి సంతోషం నెమ్మోముపై విరామం లేకుండా లాస్యమారంభించింది. తరువాత తనకూ వాలికీ కలిగిన వగడు కారణం చెప్పడానికి ఉపక్రమించాడు.

(వశేషం)

ఇది రవనర్గ

మా ఊరి సమస్య

(శ్రీ కంది 'మా వూరి సమస్య' పంపిన వారందరికీ ఒక వెల రోజువారీ ఆంధ్రపత్రిక సంపులోనూ. సొకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఆఫీసులలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను.)

కొలనుపాక

మా గ్రామ పంచాయతి కార్యాలయం, మహిళామండలి భవనాలకి శంకుస్థాపన జేశారు. కాని అవి పూర్తి కాలేదు.

ఎ. రఘుపతి రెడ్డి, కొలనుపాక, భువనగిరి, (నల్గొండ).

గుడిపాడు

ఇక్కడ నీటి సదుపాయం సరిపోదు.

ఎమ్. శ్రీప్రసాద్, గుడిపాడు, వర్ధూయాడికి, (అనంతపురం) 515408.

కొండూరు

మా గ్రామంలోని బడికి సొంతభవనం లేదు.

ఖుత్తం దుర్గారావు, కొండూరు, నందిగామ తాలూకా (కృష్ణా).

దినఫలం

19-2-81 గురువారం
శక సం. 1902—పువ్వు— 30

మేషం : వ్యాపారంలో అనుకూలత గలదినం. స్థిరాస్తి వ్యవహారాలు సుకరంగా పరిష్కార మార్గాన్ని రాగలదినం. క్రయ విక్రయాలలో లాభించేదినం. క్రీడారంగంలో అవకాశాలున్నాయి.

వృషభం : గ్రహించండి. అన్ని రంగాలలో అనుకూలత చేకూరగలదినం. ధనాదాయం గలదినం. సాహిత్య కళా రంగాలలో మీకు అవకాశాలు లభించనున్నాయి.

మిథునం : పేరు ప్రతిష్ఠలు అతిశయించగలదినం. సాంఘికంగా మీరు కృషి చేయవలసినదినం. సభా మర్యాదలకు అనుకూలమైనదినం. చాల మందికి రాజకీయంగా అనుకూలంత చేకూరనున్నది.

కర్కాటకం : ఒకానొక ప్రముఖ మిత్రుడు మీకు సహాయం చేయనున్నాడు. మీకు సర్వానుకూలత చేకూరగలదినం. సజ్జన సాంగత్యం సమకూడుట, కార్యానుకూలత సంభవించుట గమనించగలరు.

సింహం : ఆదాయం సంతృప్తి దినంగాను, అందరకు మించి ఇబ్బందులకు గురికావటం కూడ జరుగుతుంది. బంధువుల మూలాన ఏదో విధంగా చికాకు సంభవించే దినం.

కన్య : జాగ్రత్త వహించాలి. వస్తువులు పోగొట్టుకొనుటకు, చికాకులకు, చిరాకు పడుటకు అవకాశాలతో గొడవలకు, లోడ్డిన ప్రమాదానికి ఒకవేళ గురి కావలసిన దినం.

తుల : వ్యాపారం సవీగా సాగించండి. అనుకూల ఫలదాయకంగా గ్రహించండి. నూతన విషయాలు అనేకం తెలిసికొనుటకు, అప్పులు వసూలు చేసికొనుటకు అలుకూలతగల దినం.

వృశ్చికం : నూతన విషయాలు తెలిసికొనుటకు, క్రొత్త వ్యాపారం ఏదైనా ప్రారంభించేవన్నాగానికి, భాగస్థులతో దిగగానికి అనుకూలదినం వస్తువాహన సమకూర్చుకోక ఆయుత్త అవుతాలని గ్రహించండి.

ధనుస్సు : వ్యాపారం సుకరంగా సాగుతుంది. భాగస్థులతో వ్యాపారంచేసే వారైతే పేచీలు రాకుండా చూసుకోండి. మీతాలూకు వస్తువులు పోతాయేమో జాగ్రత్త వహించాలి.

మకరం : దూర దేశాన్నుండి, ఏవో వార్తలందనున్నాయి. సర్వ విషయాలలో మీకు అనుకూలదినంగా భావించండి. ఆలోచనలు పలించి లాభదాయకాలుకాగలవు.

కుంభం : జాయింటు వ్యాపారంగాని, భారీ వ్యాపారంగాని ఫలితానికి రాగల అవకాశంగలదినం. చాలమంది క్రీడారంగపు కాశాలున్నాయని గ్రహించాలి.

మీనం : ప్రముఖులైన, మీ శ్రేయోభిలాషులైన, అడపా దడపా మీకు సహాయం చేయగల వ్యక్తులను ఈ దినం కలిసికోగలుగుతారు. మీ పరిస్థితి, ముఖ్యంగా ఆదాయ మార్గాన సుగమంగా ఉన్నదని గ్రహించగలుగుతారు.

విద్యాన్ కోటుసత్యరంగయ్యశాస్త్రి

రూ. 589 కోట్ల ఇన్‌కంటాక్స్ బాకీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: శంలో 1979—80 ఆర్థిక సంవత్సరాంతానికి ఆదాయపు పన్ను బకాయి మొత్తం 589 కోట్ల రూపాయలని కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ సిసోదియా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (జనతా) ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిస్తూ, 17 మంది వ్యక్తులు, సంస్థలు ఒక్కొక్కదాని నుండి కోటి రూపాయలపైగా ఆదాయపు పన్ను బకాయి ఉన్నట్లు శ్రీ సిసోదియా తెలిపారు. (హి. స.)

తెలుగు

బీడీ కార్మికులు

అయ్యా! కార్మిక మంత్రి శ్రీ వెంకటస్వామిగారు 21—1—81 రోజున పత్రికా ప్రకటనలో బీడీ కార్మికులకు గల సంవత్సరంవారు ప్రకటించిన వేతనాలు చెల్లించని బీడీ యజమానులపై అయ్య (జాతీయ భద్రత చట్టం క్రింద అరెస్టు చేస్తామని ప్రకటించారు.

కాని నేటివరకు బీడీ కార్మికులకు రాష్ట్రంలోను నగరంలో ఎక్కడ ప్రభుత్వం ప్రకటించిన కూలిరేట్లు ఇవ్వడంలేదు. ఉదా. నగర పారిశ్రామిక కేంద్రమైన బాలానగర్, గురుమూర్తి నగర్ ప్రాంతాలలో గత 12 సంవత్సరాలుగా బీడీలుచుట్టె మహిళా కార్మికులు ప్రభుత్వం ప్రకటించిన కూలిలలో 1000 బీడీలకు 2—50 మొదలుకొని రు. 4—00 లు మాత్రమే చెల్లిస్తున్నారు. 50 శాతం ఇవ్వడం లేదు. ఈ ప్రాంతంలో 1000 కి పైగా స్త్రీలు బీడి కార్మికులు బీడియజమానులపై కాంట్రాక్టర్లపై ఆధారపడి బ్రతుకుతున్నారు.

1977 సంవత్సరంలో బీడీ కార్మిక సంఘం పెట్టుకొని ప్రభుత్వం ప్రకటించిన కూలిరేట్లని చెల్లించమని గట్టిగా కరగా కాంట్రాక్టర్లు వారి కంపెనీలను 6 మాసాలవరకు మూసి కొనిపోయినవారు.

మహిళా కార్మికులకు ఇతర జీవనాధారంలేక వారు ఇచ్చిన రేటుకు పనిచేయవలసి వస్తుంది.

గత 12 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో బీడీ కార్మికులను వారి ఇష్టంవచ్చినట్లు వాడుకొంటున్నారు. జీతాలు ఒక క్రమపద్ధతిలో చెల్లించరు.

ప్రస్తుత కార్మికులు ప్రభుత్వం ప్రకటించిన గత సంవత్సరం రేటురు 5—85 పైసలు ఇవ్వమని కరగా కంపెనీలను మూసి వేస్తామని బెదిరిస్తున్నారు.

ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సుకొరకు చేసే ప్రకటనల మాండా, కార్మికులకు జరిగే అన్యాయాన్ని నష్టాన్ని పరిశీలించి, యజమానులపై చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాము.

కాంట్రాక్టు పద్ధతిని వెంటనే రద్దుచేస్తూ గత 12 సంవత్సరాలుగా రావలసిన బకాయిలను చెల్లింపచేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన కూలిరేట్లు చెల్లించుటం కొరకు చర్యలు తీసుకోగలరు.

పి. ఆనంద్ మోహన్, కార్యదర్శి ఇతరులు, కేతమూల్ ఎసోసియేషన్, గురుమూర్తినగర్, హైదరాబాద్—500037

టెలిఫోన్ల కొరత

అయ్యా! ఏలూరు పట్టణంలో కొత్తగా టెలిఫోన్ కనెక్షన్ గత సంవత్సరం ఆగస్టు వేలనుండి ఇవ్వడంలేదు. ఇప్పటికి ఎంతోమంది టెలిఫోన్‌కోసం డిపాజిట్ కూడా (రు 800 లు) కట్టినప్పటికీ ఇంతవరకు ఫోన్ అతీతిలేదు. ఈ విషయమై గత సెప్టెంబర్‌లో డివిజనల్ ఇంజనీర్‌ను కలుగా "కొత్త బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉందనీ, అదని ఒకటి రెండు నెలలో పస్తామని నెలవిచ్చియున్నారు. కాని ఇంత వరకూ అనలు అటువంటి ప్రయత్నమేమీ జరిగినట్లు కన్పించడంలేదు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చిపెట్టే ఇటువంటి 'కమర్షియల్ సర్వీస్' కూడా ప్రజలకు కలగజేయలేకపోవడం శోచనీయం. ఏలూరు టెలికమ్యూనికేషన్ డివిజన్‌లో గతంలో ఎప్పుడూ లేనంత తీవ్రంగా "రెడ్ టేపిజం" స్వైర విహారం చేస్తున్నదనడానికి ఇదో చిన్న ఉదాహరణ. కమర్షియల్ కాల్ కోసమైతే సిబ్బంది కాలం వెళ్ళబుచ్చుతూ, టబ్బుడు బిల్లులు వసూలు కట్టిన బిల్లులకే కట్టలేదని మళ్లీ 'అవుట్ స్టాండింగ్ బిల్లు' అని వసూలు చేస్తున్నారు. ఇప్పటికి 1200 పైగా టెలిఫోన్‌లున్నాయి. ఇంకా మూడు వందలకుపైగా కనెక్షన్ల అవసరార్థం వేచియున్నారు. అయినప్పటికీ ఇక్కడ ఆటో ఎక్స్ఛేంజి స్థాపించలేదు. మాన్యుయల్ ఎక్సాంజి సిబ్బంది నిర్లక్ష్య వైఖరివలన వినియోగదారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.

పి. వారాయణరావు, నర్సింహారావుపేట, ఏలూరు.

"హాస్యాస్పదం!"

అయ్యా, రి. 25.1.81న పిఠాపురం నుండి జి. ఉమామహేశ్వరరావుగారి లేఖ చూసి ఈ లేఖ వ్రాస్తున్నాను.

దేశ పరిస్థితులు అర్థికంగా పరిపాలనా పరంగా కొరవడి ఉన్నాయి. తంలోని అనిశ్చిత స్థితికి, అసంతృప్తితో—అసహనంతో జీవించలేని ప్రజలు సమ్మెలూ—లాకవుట్లు చేస్తే దానికి బాధ్యులు ప్రతి పక్షాలు పేరు గాదు. అన్ని అలజడులకు ప్రభుత్వ దమన విధానమే ప్రధాన కారణం. (ప్రజల ఆవసరాలు (కనీసవరాలు మాత్రమే!) తీర్చ లేని ఏ ప్రభుత్వమైనా ఆస్థిరదేనవే విషయం గుర్తించగలరు. మన అం. ప్ర. విషయం చూస్తే విజయమేదం లేదా? సూర్యుడైన వెలుగులు లేని నావ ఏదో ఒక రోజు మునగతప్పదు. నేడు కేంద్రంలో మెటుకు ఎదురండి నిజమైన ప్రజాసేవకులు? ఎవరి స్వార్థ సేవకులు? ప్రతి వాడూ తన సీటు కోసం అందుకు పై వెళ్ళ దయా భిక్ష కోసం చేసే వాళ్లు అన్ని నిజంగా ప్రజల కోసం బాధ పడేవాళ్లెవరు?

టి. వి. గౌతమ్, మొద్దులగూడెం, ఖమ్మం! 507306

సెక్యులరిజం జిందాబాద్

అయ్యా, సెక్యులరిజం అంటే : ఈ దేశం అంతా ఒకటే అని భావించడం కాదు, ముస్లిములు, క్రైస్తవులు హిందువులుగా ఈ దేశం విడిపోయి ఉందని సమ్మతం, అట్లాతేగే ఉండలని కోరుకోవడం,ముస్లిములు,క్రైస్తవులు మైనారిటీలు, మైనారిటీలని పదేపదే చెప్పడం, ముస్లింలరక్షణకు సైన్యంలో ముస్లింలు తప్పకుండా వాళ్ల జనాభా నిష్పత్తిలో ఉండాలి. క్రైస్తవుల రక్షణకుకూడా మరిఆ విధంగానే వాళ్ల జనాభా నిష్పత్తితో క్రైస్తవ సైనికు లుండాలి. మైనారిటీలుగా తాము రిజర్వేషన్లు పొందడానికి, ఎల్లప్పటికీ, ఆ ప్రత్యేక హక్కులతో మైనారిటీలుగానే ఉండిపోవడానికి వాళ్లంతా మూకుమ్మడిగా తమమతాన్ని (అధికారంలో ఉన్న) సెక్యులరిస్టు పార్టీకి వెయ్యాలి.

మరి దేశంలో ఏ మతానికీ చెందని నాస్తికులు కూడా ఉన్నారు. లెక్కచేస్తే కనీసం పీళ్ళశాతం (క్రిస్టియనులతో సరిసమానంగానైనా ఉంటుంది. వాళ్లు మైనారిటీలే—ఎందుకంటే వీళ్లు హిందూ మతస్థులు కాదు కనుక ఆ ప్రకారం సైన్యంలో కొంత శాతం నాస్తిక సైనికులు కూడా ఉండాలి. అట్లా లేకపోవటం వల్లనే ఈ దేశంలో నాస్తికులు సైకి రాలేకపోతున్నారు. అంతే కాదు రేడియోల్లో వాళ్ల మతానికి కూడా కొంత సమయం కేటాయించాలి (ప్రభుత్వోద్యోగాలలో రిజర్వేషన్లు ఉండాలి అప్పుడే మనది నిజమైన సెక్యులరిస్టు ప్రభుత్వం అవుతుంది. అంతే కాదు, మన దేశంలో మత కలహాలే కాక కుల యుద్ధాలుకూడా జరుగుతున్నాయి.పిఠాపురం,మన్నీలు—వారి జనులుమనుష్యులు. కేతిలిక్కులు ప్రొటెస్టంటులు పరస్పరం జగడాలాడుకుంటున్నారు. మరి ఇలాంటి సంఘాలు, కులాల వారీగా కూడా వారివారి జనాభా నిష్పత్తి బట్టి సైన్యంలో, ప్రభుత్వంలో అవకాశం కల్పించాలి. లేకపోతే లేక వారికి రక్షణ లేకుండా పోతుంది. కలహాలు జరిగిపోతాయి.

ఈ విధంగా సెక్యులరిజాన్ని ఎంత మేరకు వీలయితే అంత మేరకు వ్యవస్థీకరించాలి. అప్పుడుగాని మన దేశంలో అశాంతి సమస్యలు తీరవు.

పత్రికలు కూడా సెక్యులరిజం పాటించాలి. హోరీ, ఘటనలే దుష్ప్రచారాల గురించి, కీజీ, రాజా ప్రతాప్ సింహ కృత్యాల గురించి వ్రాయకూడదు. అవి ముస్లిములకు బాధ కల్గిస్తాయి కనుక. ఆర్.ఎస్.ఎస్.కు నిన్న లక్ష్య లున్నాయని దాన్ని పత్రికలు, పరిశోధనలు చెయ్యవచ్చు కాని, కోట్ల దండల్లో ఈశాన్య రాష్ట్రాలలో జరుగుతున్న మతం మార్పిడి గురించి పరిశోధించి వ్రాయకూడదు. అవి క్రైస్తవ మైనారిటీలను ఇబ్బందిపెడ్తాయి కనుక. అంతేగాదు దేవుడున్నాడనిగాని, డైవత్వం వగైరా పనుకలు కుదుర్లు—వ్రాయకూడదు—అవి నాస్తిక మైనారిటీ (వజ్రనీకాన్ని, వాళ్ల నిశ్వాసలనీ దెబ్బ తీసేవి కనుక. అప్పుడే సెక్యులరిజ్మ, సోషలిజ్మ, (ప్రజాస్వామ్య వల్లిక్కుల్లో పత్రికలు బాధ్యతాయుతంగా పని చేసినట్లవుతుంది.

వెంగ పూడి కృష్ణారావు, 9—5—4, గుడివీధి, శ్రీకాకుళం.

లారీ ప్రమాదంలో 14 మంది దుర్మరణం

హుబ్లి, ఫిబ్రవరి 18: హుబ్లి— కార్వార్ మెయిన్ రోడ్డుపై ఇక్కడికి 6 కి. మీ. దూరంలో ఉన్న అంచా తిరిగి వద్ద జరిగిన లారీ ప్రమాదంలో 14 మంది అక్కడికక్కడే మరణించారు. వారిలో నలుగురు గాయపడ్డారు.

రెండు పెద్ద కంకరరాతి బండలను తీసుకెడుతున్న లారీ బరువుకి పక్కకు కూలిపోగానే లారీలో ప్రయాంచేస్తున్న వారిపై బండలు పడి 14 మంది ఎచ్చటి అయ్యారు. ఎవిపోయిన వారిలో ఇద్దరు ఆడవారు, ఎనిమిదేళ్ళ కుర్రవాడు ఉన్నారు.

గాయాలు తగిలిన వారిలో క్లీనరు, ఇంకో వ్యక్తి ప్రమాద పరిస్థితిలో ఆస్పత్రిలో ఉన్నట్లు పోలీసులు తెలియ జేశారు.

వాలుగుపై పనల అశోక్రాడ్డి లారీ డ్రైవరు (తోలో ప్రయాణికులను ఎక్కించుకొన్నాడు 14 మంది ప్రయాణికులూ స్వర్గానికి. టిక్కెట్టు లేకుండా వెళ్లిపోయారు.

కాండ్లా పోలీసుఅధికారి సస్పెన్షన్

ముజఫర్‌నగర్, ఫిబ్రవరి 18: గత ఆదివారం స్టేషనులో సమాచారాన్ని రాబట్టడానికి ఒక దింపతుల జంటను హింసించిన కాండ్లా పోలీసుస్టేషను అధికారి శ్రీ ఎస్. ఎస్. అగర్‌వాల్‌ను పై అధికారులు సస్పెండు చేసి ఇంట

"జాతీయ వేతన విధాన సంఘం ఏర్పాటు యోచన లేదు"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:

కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం కోసం జాతీయ వేతన విధాన సంఘాన్ని నియమించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ మగన్‌భాయ్ బారాట్ రాజ్యసభలో తెలిపారు.

జీవిత భీమా సంస్థ ఉద్యోగుల వేతన వ్యవస్థ గురించి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ, మంత్రి ఈ విషయం స్పష్టం చేశారు.

జీవిత భీమా సంస్థ 1974 సం. లో సమ్మెచేసి, తిరిగి ఉద్యోగంలో కొనసాగుతున్న ఉద్యోగుల్లో కొందరు సంస్థలో తమ వర్గవర్గాలలో ఆందోళనలు ఏర్పడ్డాయని, ఈ స్థితి పరిణతి చెందకుండా ప్రభుత్వం ఇటీవల అర్థికపరమైన చర్యల ద్వారా జ్యోతిష పరిష్కారం చేశారని శ్రీ బారాట్ తెలిపారు.

ప్రశాంతంగా సాగిన అహ్మదాబాదు బంద్

అహ్మదాబాదు, ఫిబ్రవరి 18:

అహ్మదాబాదులో వైద్య విద్యార్థులు పిల్చిన ఇచ్చిన బందు ప్రశాంతంగా జరిగిపోయినా కేంద్ర సహాయ హోం మంత్రి శ్రీ యోగేంద్రమకవానా నివాసాన్ని నిరసనకారులు ముట్టడించారు. పోలీసులు కాల్పులు జరిపారు. అక్కడ నున్న స్టాండులోని ఆర్.టి.సి. బసుపై విద్యార్థులు రాళ్ళు రువ్వి పారిపోయారు.

ఇది ఇలా ఉండగా పోడిశెట్టి ఆందోళన సందర్భంగా పోలీసు కాల్పుల మూలంగా 16 మంది ఇప్పటి వరకు మరణించారు. కర్ఫ్యూ ఎత్తివేయకుండా మరిన్ని జాగ్రత్తలు కొనసాగుతున్నాయి. అహ్మదాబాదులో ఒక్క కోర్టులు తప్ప అన్నీ బంద్ అయ్యాయి.

తమకు పదోన్నతులు నివ్వని శాసనసభ్యులను పోగొట్టి తొలగించాలని 177 తెలుగు జిల్లాల ప్రధానోపాధ్యాయులు 50 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ వెంకటసుబ్బయ్య హైదరాబాదు పర్యటన

హైదరాబాదు, ఫిబ్రవరి 18:

కేంద్ర దేశీయాగ, పర్యాటకశాఖ సహాయ మంత్రి శ్రీ వి. వెంకటసుబ్బయ్య, ఈ నెల 19 వ తేదీ [illegible] హైదరాబాదుకు వస్తారు. అదే [illegible] 20 వ తేదీన ఇక్కడికి వచ్చి, మరునాటి రోజు బెంగుళూరు వెడతారు. 23 వ తేదీ తెంగుళూరు నుండి వచ్చి 24 వ తేదీ ఉదయం ఢిల్లీ వెడతారు.



ఆదిపత్రి పట్టణంలో ఇళ్లు నిర్మించు పనివారు యూనియన్ స్థాపించుకున్నారు. రిటర్నింగ్ ఆఫీసరుగా శ్రీ ఇంద్ర కోదండయ్య వ్యవహరించారు. కార్యవర్గము: సర్వశ్రీ దేవర పెద్ద సుంకన్న అధ్యక్షుడు, అక్కం బాలన్న ఉపాధ్యక్షుడు, కాన్సంశెట్టి లక్ష్మయ్య కార్యదర్శి, ఏకాశి ఎల్లప్ప ఉపకార్యదర్శి, ఇంద్ర నారాయణస్వామి ఉపకోశాధికారి, జిల్లా చంద్రాయుడు కోశాధికారిగా ఎకగ్రీవంగా ఎన్నికైనారు.

అనంతపురం జిల్లా దక్షిణ తాలూకాల్లో పరిశ్రమలు స్థాపించాల్సిన ఆవశ్యకత

అనంతపురం, ఫిబ్రవరి 18:

అనంతపురం జిల్లా దక్షిణ తాలూకాలైన పెనుగొండ, సత్యసాయి, ధర్మవరము, కదిరి, మడకశిర, హిందూపురం తాలూకాలలో రెండు మూడు భారీ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తలమర్ల గ్రామ సర్పంచ్ డి. చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాంతపు ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చి ఇందుకు కృషి చేయాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ తాలూకాలలో నీటి వనరుల సద్వినియోగం వరకడం కూడా అవసరమన్నారు. ఇది జరగక పోతే ప్రజలకు తీవ్ర భృతి కలుగుతుంది. తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ ప్రాంతం త్వరలోనే యెడారిగా మారే ప్రమాదం ఉందన్నారు.

ఇదివరలటి ముఖ్యమంత్రులు ఉత్తర తాలూకాలకు నీటి వనరులు కల్పించి సుభిక్షం చేశారని, తరువాత భారత ప్రభుత్వం కల్పించుకుని ఈ తాలూకాలను "డ్రాట్ సిటీ ట్రాక్"లో చేర్చుటచే ధనికులకు, నిరుద్యోగులకు కూడా ప్రయోజనం కలిగిందన్నారు. దక్షిణ తాలూకాలను కూడా ఆ ట్రాక్‌లో చేర్చించాలని కోరారు.

అనంతపురం జిల్లా

అనంతపురం జిల్లాలో బావుల మరమ్మతుకు విజ్ఞప్తి

అనంతపురం, ఫిబ్రవరి 18:

అనంతపురం జిల్లాలో ఇరవై ప్రాంతాల వికాస బావులలో నీరు చాలా లోతులో ఉన్నందున కనీస విద్యుచ్ఛక్తి, పవర్ సరఫరా ఒక్క సంవత్సరానికి రు. 25 వంతున చార్జి చేయవలసిన రిమ్మానిండక మైనది. ప్రస్తుతము పవరు చార్జి ఇదే మొత్తం అవుతోంది. ఇది అమలు పెట్టక పోయినయెడల వాల మంది రైతులు బావుల వేయవే విడనాడుతారని వస్తుందని, రైతులకు సేద్యం బావులకు రిగ్గులు నడపడానికి బావులలో నీరు పడని సందర్భాలలో దానిని ఉపయోగించి, నీరు పడిన వాటికి 50 శాతం సబ్సిడీ రేట్లలో అప్పుగా ఇవ్వగలదని అంచనా. తమ ఫిక్షర్‌ని విస్తరించేయుటకు యాజమాన్యం ఆలోచిస్తుంది. అప్పుడు అనంతపురం జిల్లాకు కీటకాలు, తలపులు కూడ తయారు చేస్తారు. వాల దేశాల నుండి వీరి ఉత్పత్తుల గురించి ఎంక్వయిరీలు వస్తున్నాయి. వారి సేల్స్ మేనేజరు త్వరలో విదేశాలలో పర్యటనకు బయలు దేరనున్నారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి యులు ఈ సంగతి తెలియచేశారు.

ఏవోడైజింగ్ ఇండస్ట్రీస్ ఉత్పత్తులకు గిరాకీ

అనంతపురం, ఫిబ్రవరి 18:

ఎస్. ఎస్. ఏవోడైజింగ్ ఇండస్ట్రీస్ వారు తయారు చేస్తున్న ఏవోడైజరు అయ్యామినియం బిల్డింగ్స్ పోర్టబిల్‌కు విలువ గిరాకీ ఉంది. విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.

5వ తేదీన సిలిండర్‌కు కూడా వీరి ఉత్పత్తులు ఎగుమతి అయినవి. ఆ దేశాలలో ఇలాంటి పరికరాలు వీర్పాటు చేసే బృందం కూడా చేరుకోబోతున్నారు. దీనిని వెంకాట్రేంబాబు రు. 12 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. తమ ఫిక్షర్‌ని విస్తరించేయుట యాజమాన్యం ఆలోచిస్తుంది. అప్పుడు అనంతపురం జిల్లాకు కీటకాలు, తలపులు కూడ తయారు చేస్తారు. వాల దేశాల నుండి వీరి ఉత్పత్తుల గురించి ఎంక్వయిరీలు వస్తున్నాయి. వారి సేల్స్ మేనేజరు త్వరలో విదేశాలలో పర్యటనకు బయలు దేరనున్నారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి యులు ఈ సంగతి తెలియచేశారు.

అమెరికన్ రాయబారి బృందం అనంతపురం సందర్శన

అనంతపురం, ఫిబ్రవరి 18:

మద్రాసు (అమెరికా) నుంచి రోటరీ క్లబ్ ఆఫ్ ఢాకా నాయకత్వాన ఒక బృందం ఇటీవల అనంతపురం జిల్లాను, పూలాలు లోబల పాలు సందర్శించింది.

ఏరియా కోఆర్డినేటరు రోటరీయన్ డి. వి. రావేంద్రరావు వారి పర్యటన వివరాలు తెలియచేశారు. ఈ బృందంలో విద్యార్థులతో కలిసి పనులు జరిపారు. అనంతపూర్ రోటరీ క్లబ్ నిర్మించిన ఉచిత వైద్య శిక్షణా కేంద్రం చూచారు. గుత్తి, రాయదుర్గం, పెనుగొండ, ధర్మవరం, కదిరి, మడకశిర, హిందూపురం, పుట్టపర్తి, రాప్తాడు, తాడిపత్రి, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, పెనుకొండ

జనవరి 26న మహబూబ్ నగర్ లో జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణరావు జెసి రాజేంద్రరెడ్డిని జెసీగా ప్రతిష్ఠించినప్పటి చిత్రం. రాజేందర్ రెడ్డి మైక్ వద్ద నుంచుని మాట్లాడుతున్నారు.

విద్యార్థి ఉద్యమాల అణచివేత: విద్యార్థి పరిషత్ నిరసన

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 81: రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను ప్రభుత్వం బలప్రయోగంతో, హింసాయుత చర్యలతో అణచివేస్తూ, ప్రజల శాంతియుత పద్ధతుల ద్వారా జరిపే పోరాటాలను అణచివేస్తున్నదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆరోపించింది.

మహబూబ్‌నగర్ జిల్లా

అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పరిణామాలను, ఒక తీర్మానంలో ఆలోచించింది. విద్యార్థులను ఉద్యమాలకు ప్రేరేపించిన మూలకారణాలను పరిష్కరించకుండా ఇరువురి దమననీతితో అణచివేయడానికి ప్రయత్నించడాన్ని తీర్మానం తీవ్రంగా ఖండించింది.

ఇటీవల పత్రాల సంభవించిన సంఘటనలు అనేకం విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలు ప్రభుత్వం బలప్రయోగంతో, హింసాయుత పద్ధతుల ద్వారా అణచివేస్తున్నదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆరోపించింది.

అస్సాంలో అఖిల అస్సాం విద్యార్థి సంఘం జరుపుతున్న శాంతియుత వీరోచిత పోరాటానికి విద్యార్థి పరిషత్ సంఘీభావ పూర్తి మద్దతు ప్రకటిస్తూ మరో తీర్మానం చేసింది. అస్సాం ఉద్యమంలో దమనకాండలో గురై ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు విద్యార్థి పరిషత్ జోహార్లు అర్పించింది.

ప్రభుత్వం నిధుల కేటాయింపులో విద్యారంగానికి కనీసం 10 శాతం కేటాయించాలనీ, ఆర్థిక ప్రగతికై వృత్తి విద్యా శిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, దేశ సమైక్యత లక్ష్యంతో జాతీయ భావాలు పెంచే విధంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించాలని విద్యా బోధనను సామాజిక బాధ్యతగా ప్రభుత్వం గుర్తించాలని పరిషత్ విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం విద్యారంగంలో సక్రమమైన మార్పులు తీసుకొని రాలేకపోవడం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని మహాసభ ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా సామాజిక న్యాయానికి, విద్యార్థి లోకానికి, దేశ శ్రేయస్సుకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని కించపరిచేదిగా ఉందని తీర్మానంలో పేర్కొన్నారు.

విద్యారంగం స్వయం ప్రతిపత్తి నేతి బీరకాయలో నేతిపలె లుప్తమై పోయిందనీ స్వార్థ రాజకీయ శక్తులు దేశ భవిష్యత్తును విస్మరించే, విద్యావేత్తల సలహా తీసుకోనకుండా తమ ఇష్టానుసారం మార్పులు చేస్తున్నారనీ, పైగా దీనిని విద్యారంగం వికాసంగా పేర్కొంటున్నారని మహాసభ విమర్శించింది.

ప్రభుత్వం చేపట్టిన అస్పష్ట తప్పుడు విధానాలవల్ల నేడు విద్యారంగంలో గందరగోళం ఆయోమయ పరిస్థితి ఏర్పడిందని అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహేశ్ శర్మ నిశితంగా విమర్శించారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలిస్తామని ప్రగల్భాలు పలికే పాలకులు బడ్జెట్‌లో కేవలం రెండు శాతం నిధులను మాత్రమే విద్యారంగానికి కేటాయించారని దేశంలో సగంపైగా జనాభా ప్రాథమిక విద్యకు కూడా నోచుకోలేదనీ, ప్రభుత్వ విద్యా విధానం ధనవంతులకు అస్తిపరులకు మాత్రమే పరిమితమనీ ఆయన ఆరోపించారు.

సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మునిగండ శివప్రసాద్ ప్రసంగిస్తూ, రాజకీయ నాయకులు విద్యార్థులను కరివేపాకులా ఉపయోగించుకో చూస్తున్నారనీ, విద్యార్థులు అప్రమత్తతగా ఉండాలని అన్నారు. రాజకీయ నాయకుల కుల, మత, ప్రాంత విభేదాల విషవాయువులవల్ల పవిత్రమైన విద్యాలయాలు కలుషితమవుతున్నాయని ఆయన వాపోయారు.

విద్యార్థి పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ విజయ కుమార్ బాపట్ల మాట్లాడుతూ, ప్రభుత్వం ఇంటర్‌కు విద్యార్థులకు ఉచిత వేతనాల మంజూరు చేయక పోవడం శోచనీయమని అన్నారు.

శ్రీ హరిశ్చంద్ర శర్మ, జిల్లా కార్యదర్శి శ్రీ సాగి, కుమారి సంధ్య ప్రభృతులు ప్రసంగించారు. [హి. స.]

పోలీసు వ్యవస్థ ఆధునీకరణకు రు.100 కోట్లు ఖర్చు: మక్వానా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

దేశంలో పోలీసు వ్యవస్థ ఆధునీకరణకై వంద కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా తెలిపారు.

పోలీసు కంప్యూటర్ వినియోగ రంగం సమీక్షించేందుకు ఆయన నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఇందులో పదికోట్ల రూపాయలతో పోలీసులకు కమ్యూనికేషన్ పరికరాలు, వాహనాలు, శాస్త్రీయ సాధనాలను కొనుగోలు చేస్తామని చెప్పారు.

కంప్యూటర్ల పనిమర్మాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని, తద్వారా పోలీసుల పనితీరు కూడా పెరుగుతుందని ఆయన సూచించారు.

వివిధ రాష్ట్రాలకు 12 కంప్యూటర్లను అందజేశామనీ, వాటిలో ఏడు పనికరాలు అప్పటికే పని ప్రారంభించాయని అంటూ, ఒకటి రెండు సంవత్సరాలలో అన్నిరాష్ట్రాలకు కంప్యూటర్లను అంది జేయ గలమని గోనీ ఇన్నారు. [హి. స.]

ప్రాణావసర ఔషధాల ఉత్పత్తిని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:

ఏ ప్రాణావసర ఔషధం ఉత్పత్తినీ పూర్తిగా ప్రైవేటు కంపెనీలకు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించలేదని పెట్రోలియం శాఖామంత్రి శ్రీ పి. సి. సేథి లోక్‌సభలో చెప్పారు.

25 రకాల ప్రాణావసరఔషధాల ఉత్పత్తిని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందా అని శ్రీ కమ్యూనిస్టు శాస్త్రి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ ప్రకటన చేశారు.

బేగం హనీనా బాంగ్లా అవామీలీగ్ అధ్యక్షులుగా ఎన్నిక

ఢాకా, ఫిబ్రవరి 18:

బంగ్లాదేశ్ అవామీ లీగ్ అధ్యక్షురాలుగా బేగం హసీనా రెండో పర్యాయం ఎన్నికయినారు. బేగం హసీనా రెండో పర్యాయం లభించిన మొదటి మహిళ.

ఇప్పటివరకూ అధ్యక్షుడుగా వున్న శ్రీ అబ్దుల్ మాలిక్ ఉకీల్ కార్యదర్శులుగా ఎన్నికయినారు. శ్రీ అబ్దుల్ రజాక్ పార్టీ సెక్రటరీ జనరల్ కార్యదర్శిగానూ, శ్రీ తోఫైల్ అహమ్మద్ సంయుక్త కార్యదర్శిగానూ ఎన్నికయినారు.

6 వ ప్రణాళికలో పేదల సముద్ధరణ కృషి

పెడ్యాల్డువర్గాల అభివృద్ధికి రాష్ట్రాలకు రు. 600 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: అరవ ప్రణాళికలో పెడ్యాల్డు వర్గాల ఆర్థిక అభివృద్ధి కృషికి తోడుగా కేంద్రం రాష్ట్రాలకు రు. 600 కోట్లు ప్రత్యేక సహాయం చేస్తుంది.

ప్రణాళికలో పేదల సముద్ధరణకు ఇందా ఈ క్రింది కార్యక్రమాలు తలపెట్టబడ్డాయి:

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద 1.5 కోట్ల గ్రామీణకుటుంబాలకు ప్రత్యేక సహాయం చేసి 75 లక్షల మందిని పేదరికం నుండి బయట పడవేయడం.

పట్టణ ప్రాంతాలలో 60 లక్షలమందిని పేదరికం నుండి సముద్ధరించడం.

గిరిజనాభ్యున్నతికి రాష్ట్ర ప్రణాళికలో కేటాయింపబడిన మొత్తాలుగాక గిరిజన ఉపయోజనాలకు అదనంగా రు. 470 కోట్లు ప్రత్యేక కేంద్ర సహాయం.

జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద ఏటా 30 కోట్లనుండి 40 కోట్ల వరకు పని దినాల ఉపాధిని కల్పించి, ఈ పథకం క్రింద 3 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం కల్గించడం.

ప్రణాళికా కాలంలో 3.4 కోట్లమందికి అదనంగా ఉపాధి కల్పించడం.

68 లక్షలభూమిలేని పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, 36 లక్షల కుటుంబాలకు గృహనిర్మాణసహాయం చేయడం.

మొత్తం 46 వేల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం.

నీటి వసతి లేక మిగిలి పోయిన 1.9 లక్షల గ్రామాలకు రు. 2007 కోట్ల ఖర్చుతో మంచి నీటి వసతి కల్గించడం.

పట్టణ మురికి వాడలలో అదనంగా కోటి మందికి తమ పరిసరాలు అభివృద్ధికి సహాయం చేయడం.

2000 గ్రామాలకు రు. 1165కోట్ల ఖర్చుతో అన్ని బుతువుల్లోను ఉపయోగించే గట్టి రోడ్లతో అనుసంధించడం అరవ ప్రణాళికలోని విశేషాలుగా తెలుపబడింది.

—— : o : ——

ఎ. జి. ఆఫీసు రజతోత్సవ నాటిక

హైదరాబాద్, ఫిబ్రవరి 18: తెలుగు నాటక సమితి [ఎ. జి. ఆఫీసు హైదరాబాద్], రజతోత్సవ సందర్భంలో ఒక భాగంగా మార్చి చివరి వారంలో తెలుగు నాటక— నాటిక పోటీలు నిర్వహించనున్నది. రాష్ట్రంలోని అవుత్సాహక సమాజాలే కాకుండా ప్రవాసాంధ్రులుకూడా ఈ పోటీల్లో పాల్గొన వచ్చు. ఎన్నికైన నాటకాల్లో ఉత్తమ ప్రదర్శనకు రు.1116, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.716ల నగదు బహుమతులతో పాటు రోలింగు షీల్డులు యివ్వ డుతాయి. అలాగేనాటికలలో ఉత్తమ ప్రదర్శనకు రూ. 716 ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ. 516ల నగదు బహుమతులతో పాటు రోలింగ్ షీల్డులు యివ్వబడుతాయి. ఇదొక నాటకం— నాటికలకు ఉత్తమరచనకీ, ఉత్తమ దర్శకత్వానికీ కూడా బహుమతులున్నాయి. వివరాలకు దరఖాస్తులు ఈనెలాఖరులోగా సంపాదక కార్యదర్శి తెలుగు నాటక సమితి, ఎ. జి. ఆఫీసు, హైదరాబాద్—500476 వారు కోరుతున్నారు.

గ్రామాల పునర్నిర్మాణం: సైనికుల కొత్త పాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 18 : మనదేశ సైనికులు సరిహద్దుల భద్రతను కాపాడటంతోపాటు, గ్రామాల పునర్నిర్మాణంలో కూడా చెనుకడరనేదానికి ఒక ఉదాహరణ ఈ క్రింది వార్త.

1977 తుఫానుకు గురైన రేపల్లె తాలూకా బాపట్లపాలెం గ్రామాన్ని సైనికాధికారులు దత్తతకు తీసుకొన్నారు. గ్రామ పునర్నిర్మాణం దాదాపు పూర్తి అయింది.

ఈ గ్రామంలో 402 కుటుంబాల వారు ఉన్నారు. వీరిలో 261 కుటుంబాలు సైనికులు, మాజీ సైనికులకు చెందినవి. అధిక సంఖ్యాకులు మద్రాసు ఎంజినీరింగ్ గ్రూప్‌కు చెందినవారు. వీరందరికీ ఒక ఎకరం నుంచి 10 ఎకరాలవరకు సాగుభూమి ఉంది. గ్రామంలో ఉర్దూ మీడియం అప్పర్ ప్రయిమరీ స్కూలు ఉంది. గ్రామంలో రెండు బావులు మాత్రం ఉన్నాయి. ఒకదాంట్లో నామమాత్రంగా నీరు ఉంటూ ఉంటుంది. రెండవదాంట్లో కూడా బాగా వేసవిలో నీరు తగ్గిపోతూ ఉంటుంది. రేపల్లె—నిజాంపట్నం రహదారి నుంచి చిన్న మట్టిరోడ్డు మాత్రం ఉంది. ఈ గ్రామం రేపల్లెకు 20 కి. మీ దూరంలో ఉంది.

గ్రామంలో చిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 11 పడకలతో ఏర్పాటై ఉంది.

గ్రామానికి మంచి రోడ్లు ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరా చేయడం జరుగవలసి ఉంది.

రాష్ట్ర సైనికబోర్డు అందచేసిన రు 25 వేల విరాళంతో 2400 కొబ్బరి మొక్కలు గ్రామాలలో నారుబడ్డాయి. వీటివల్ల కుటుంబానికి ఏటా వేలు రూపాయల పైగా ఆదాయం రాగలదని అంచనా.

ఇటీవల మంచినీటి పథకం చేపట్టబడి పూర్తి అయింది. నిజాంపట్నం కాలువ నుంచి చెరువుకు నీరు నుల్లింది, నీరు నిల్వ చేసేందుకు బావులు నిర్మాణం చేయబడినాయి. 5 వేల గ్యాలన్ల స్థాయిలో గల వాటర్ హెడ్‌టాంక్, 1500 మీటర్ల పొడవైన పైపులైన్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో 10 నంపులు చేయబడినాయి. రాష్ట్ర ప్రభుత్వం రు 86 వేలు ఈ పథకానికి అందచేసింది. నదరన్ కమాండ్ హెడ్ క్వార్టర్స్ రు 50 వేలు వ్యయపరిచింది. విద్యుచ్ఛక్తి బోర్డు రు 41 వేల విలువైన పనిచేసి ఉచితంగా అందచేసింది. ఎం. ఇ. జి. కె. చెందిన వధ్యులు, బెంగుళూరు సెంట్రల్ కళ్యులు, కొండపల్లి సైనిక ఇంజనీర్లు, ఈ నిర్మాణానికి తోడ్పడ్డారు. ఈ మంచినీటి పథకానికి మంగళవారం ఉదయం ప్రారంభోత్సవం జరుగుతుంది.

లోక్‌సభ భద్రతా సిబ్బందితో కిసాన్‌ల సంఘర్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:

లోక్‌సభ సందర్శకుల గాలరీలోకి 250 మంది చొచ్చుకు రావడానికి ప్రయత్నించడంతో కొద్ది సేపు గందరగోళం జరిగింది.

భద్రతా సిబ్బంది వచ్చేవే చెప్పుచున్నప్పటికీ వారు వినిపించుకోకుండా లోపలికి రావడానికి చూడడంతో భద్రతా అధికారులు ప్రవేశ ద్వారం (వెనుక రెండు) మూసివేశారు. భద్రతా అధికార్లు, సందర్శకుల మధ్య జరిగిన ఘర్షణలో ప్రవేశ ద్వారం అద్దం కూడా బద్దలయింది.

పార్టీ లక్ష్యంతో పిల్లాడదానికి వచ్చిన వారు సిద్ధపరుచుకు కర్రలు మూడ ఉపయోగించారు. అలా జరగకుండా నివారించడానికి అధికారులు ప్రయత్నించారు. వారు లోపలికి ప్రవేశించారు. [హి. స.]





Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Basheer Bagh, Hyderabad 29. Editor: S. Radhakrishna. Phones: 36992, 36867.